బాలరాముడి కానుకలన్నీ భద్రమే

- 32కిలోల బంగారు, 1518 కిలోల వెండి ఆభరణాలు సురక్షితం
- రామజన్మభూమి ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌గిరి వెల్లడి
- స్వర్ణ రామచరిత మానస్ సహా విలువైన కానుకలను మీడియాకు చూపించిన ట్రస్ట్

స్వర్ణ రామచరిత మానస్ పుస్తకాన్ని మీడియాకు చూపిస్తున్న ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌గిరి

అయోధ్య: రామ మందిరానికి భక్తులు సమర్పించిన విలువైన కానుకలన్నీ సురక్షితంగా ఉన్నాయని, వాటికి సంబంధించిన పూర్తి రికార్డులు నిర్వహిస్తున్నామని శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కోశాధికారి స్వామి గోవింద్ దేవ్ గిరి స్పష్టం చేశారు. మందిరంలో విరాళాల దుర్వినియోగంపై ఇటీవల తలెత్తిన వివాదం నేపథ్యంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. రామ మందిరానికి సమర్పించిన మొత్తం 2,926 విలువైన వస్తువులు ట్రస్ట్ ఆధీనంలో భద్రంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ట్రస్ట్ వద్ద 32.259 కిలోల బంగారు వస్తువులు, 1,518.925 కిలోల వెండి, వెండి సంబంధిత వస్తువులు ఉన్నాయని వెల్లడించారు. భక్తులు సమర్పించిన ప్రతి కానుకను దాత పేరు, విరాళం ఇచ్చిన తేదీ తదితర వివరాలతో రిజిస్టర్‌లో నమోదు చేసినట్లు చెప్పారు. సోమవారం ట్రస్ట్ మీడియా ప్రతినిధులకు బంగారు రామ చరిత మానస్, వజ్రాలతో అలంకరించిన హారం, వెండి చరణ్ పాదుకలు, వెండి కాకభుశుండి విగ్రహం తదితర విలువైన కానుకలను ప్రదర్శించింది. సోషల్ మీడియాలో గల్లంతయ్యాయని ప్రచారం జరిగిన కొన్ని వస్తువులు కూడా ట్రస్ట్ వద్ద భద్రంగానే ఉన్నాయని ఈ సందర్భంగా స్పష్టం చేసింది. స్వామి గోవింద్ దేవ్ గిరి వివరాల ప్రకారం, 2024 మార్చి 31 నాటికి ట్రస్ట్‌కు 16.765 కిలోల బంగారు వస్తువులు లభించాయి. 2024–25లో మరో 10.445 కిలోలు, 2025–26లో 5.050 కిలోలు చేరడంతో మొత్తం బంగారు నిల్వలు 32.259 కిలోలకు చేరుకున్నాయి. వెండి నిల్వల్లో అసలు రూపంలో ఉన్న వస్తువులతో పాటు, ప్రభుత్వం పర్యవేక్షణలో కరిగించి శుద్ధి చేసిన 849.272 కిలోల వెండి కూడా ఉందని తెలిపారు. దీంతో మొత్తం వెండి, వెండి సంబంధిత వస్తువుల బరువు 1,518.925 కిలోలుగా నమోదైందన్నారు. భక్తులు సమర్పించిన ప్రతి విలువైన వస్తువుకు రసీదు జారీ చేస్తున్నామని, వాటిపై ప్రతి ఏడాది స్వతంత్ర చార్టర్డ్ అకౌంటెంట్ సంస్థ ద్వారా భౌతిక తనిఖీ నిర్వహిస్తున్నామని గిరి తెలిపారు. శుద్ధి కోసం పంపిన వెండి వస్తువులను భారత ప్రభుత్వ మింట్‌లోనే కరిగించి, వాటి ఫొటోలు, బరువు, స్వచ్ఛత ధ్రువపత్రాలను భద్రపరుస్తున్నట్లు చెప్పారు.

సియా–చేతన్ రహస్య వివాహం!

కేతన్ హత్యకేసులో మరో ట్విస్ట్

పుణె: కేతన్ అగర్వాల్ హత్యకేసులో మరో ట్విస్ట్ బయటపడింది. ఈ కేసులో నిందితురాలు సియా, ఆమె ప్రియుడు చేతన్ రహస్యంగా పెళ్లి చేసుకున్నట్టు తెలిసింది. దీంతో ఈ కేసు కొత్తమలుపు తిరిగింది. కేతన్‌తో నిశ్చితార్థం జరిగిన తర్వాతే వీరు వివాహం చేసుకున్నట్టు దర్యాప్తులో తేలిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. కేతన్ అగర్వాల్‌తో సియాకు ఈ ఏడాది ఫిబ్రవరిలో నిశ్చితార్థం జరిగింది. నవంబరులో వివాహం జరిపించేందుకు ఇరు కుటుంబాలు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పెళ్లి ఇష్టం లేని సియా ఇంట్లో వాళ్లకు చెప్పకుండా నాలుగు నెలల కిందటే పుణె లోని స్థానిక రిజిస్ట్రార్ ఆఫీసులో ప్రియుడు చేతన్‌ను పెళ్లి చేసుకుందట. దీనికి ఇద్దరు స్నేహితులు సాక్షి సంతకాలు చేసినట్టు సమాచారం. కేసు దర్యాప్తులో భాగంగా సియా , చేతన్ ఫోన్ల లోని వాట్సప్ సంభాషణలను పరిశీలించడంతో ఈ విషయం బయటపడినట్టు దర్యాప్తు వర్గాలు వెల్లడించాయి. ఈ దిశగా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రత్యేక వివాహ చట్టం కింద వీరికి వివాహ ధ్రువీకరణ పత్రం జారీ అయ్యిందా అనేది వెరిఫైచేస్తున్నట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ పెళ్లి ఫోటోలను సియా తన ప్రైవేట్ ఇన్‌స్టాగ్రామ్ లో పోస్ట్ చేసిందట. అయితే ఆ తర్వాత వాటిని డిలీట్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. సాంకేతిక బృందాల సాయంతో ఆ ఫొటోలను రిట్రీవ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. జూన్ 18న కేతన్ అగర్వాల్ లోయలో పడి ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. పుణె లోని చారిత్రక లోహగఢ్ కోట వద్ద ఈ సంఘటన చోటుచేసుకుంది. తొలుత ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనగా పోలీసులు భావించగా, ఆ తర్వాత దాన్ని హత్యగా తేల్చారు.

భూభారతి ద్వారా 22 వేల అక్రమ భూ బదిలీలు

బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్

మనతెలంగాణ/హైదరాబాద్ : రాష్ట్రంలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం బిఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని... మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న భూభారతి పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. భూమి యజమానులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ఆరోపించారు. రైతులు తమ భూమి ఉందో లేదో చెక్ చేసుకోవాలని సూచించారు. ప్రజల వివరాలను ప్రభుత్వం దాచి పెట్టిందని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రజల హక్కులను కాలరాస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి,పొంగులేటి ఒకరిని ఒకరు కాపాడుకుంటున్నారని పేర్కొన్నారు. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాల్లో పోర్టల్ మార్పు చేశారని ఆరోపించారు.

చందాల కోసం బెదిరింపులకు దిగుతున్నారు

ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.ఎన్.రెడ్డి

మనతెలంగాణ/హైదరాబాద్ : ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను కొంతమంది వ్యక్తులు, ఎలాంటి గుర్తింపు లేని సంఘాల నాయకులు చందాల కోసం బెదిరింపులకు దిగుతున్నారని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎన్.రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. తాము ప్రశాంతంగా పాఠశాలలు నడుకోకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు కాకుండా మిగతా వారు ఎవరూ తమ పాఠశాలల్లోకి రాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక నుంచి ఎవరైనా బెదిరింపులకు పాల్పడితే తాము చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమలా నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ట్రస్మా ప్రధాన కార్యదర్శి కె.అనిల్‌కుమార్, ట్రెజరర్ ఎ.శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రామేశ్వర్‌రెడ్డి, మనుమంత్‌రెడ్డిలతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఎన్.రెడ్డి మాట్లాడుతూ, కొన్ని బోగస్ విద్యార్థి సంఘాల నాయకులు ఆర్‌టిఐని అడ్డం పెట్టుకుని బ్లాక్ మెయిల్‌కు దిగుతున్నారని, వారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను జీవనాధారంగా మార్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గెస్ట్ లెక్చరర్ల వేతనం రూ.50 వేలకు పెంచాలి

సిఎంకు సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ విజ్ఞప్తి

మన తెలంగాణ / హైదరాబాద్ : రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న గెస్ట్ లెక్చర్లు, గెస్ట్ ఫ్యాకల్టీల వేతనాన్ని తమ హామీ ప్రకారం నెలకు రూ.50 వేలకు పెంచాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావులకు విడివిడిగా లేఖలు రాశారు. దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు.

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్
(ఇంతకుముందు ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
నమోదిత కార్యాలయం: నెం. 769, సెన్సర్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్-2, అన్నా సాలై, చెన్నై, టిఎన్ - 600 002.

SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా దిగువ రుణగ్రహీత(లు) ఈక్విటాస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (EHFL)/ ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్ (EFL)/ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ESFB) నుండి రుణమును వినియోగించుకున్నారు. సదరు రుణగ్రహీత(లు) వాయిదాలను చెల్లించుటలో విఫలమైనందున, వారి రుణ ఖాతా అర్బిఐచే జారీ చేయబడిన మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది. సెక్యూర్డ్ క్రెడిటార్లు, రుణం మరియు రుణగ్రహీతల్లం బ్యాలా ఈ తేదీ నాటికి చెల్లించాల్సిన బకాయి మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి. రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌గా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద రుణగ్రహీత(ల) పై చర్యలు ప్రారంభిస్తూ, ఈ నోటీసు తేది నుండి 60 (అరవై) రోజులలోగా వారి పేర్లకు ఎదురుగా తెలిపిన బకాయి మొత్తమును తిరిగి చెల్లించమని కోరుతూ విఫలమైనచో సదరు ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు జరుపరూదని హెచ్చరించడమైనది. అంతేగాక SARFAESI యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (4) క్రింద సంక్రమించిన అధికారములలో ఏదేని ఒకటి లేక అన్నింటిని వినియోగించుకొని ఆస్తులను స్వాధీనము చేసుకొని మరియు వాటిని అమ్మటకు దిగువసంతకందారు హక్కు కలిగి ఉన్నారు.

క్ర. సం.	రుణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు / బ్రాంచ్ పేరు	డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి)
1.	బ్రాంచ్: జగిత్యాల రుణం నెం.: 700011174000 రుణగ్రహీత పేరు : శ్రీ/శ్రీమతి సత్తయ్య బొమ్మకంటి సహ-రుణగ్రహీతలు: శ్రీ/శ్రీమతి శారద సతీష్ బొమ్మకంటి	తేదీ: 20.05.2026 మరియు మొత్తం రూ. 12,63,266/-	షెడ్యూల్ : టి.ఎస్., జగిత్యాల జిల్లా, కరీంనగర్ రిజిస్ట్రేషన్ జిల్లా, జగిత్యాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, ధర్మపురి మండలం, మగ్గిడియెదపల్లి గ్రామం వద్ద 858.00 చ.అ.ల ప్లింత్ ఏరియా, 623.40 చ.గ.ల మరియు 521.22 చ.మీ.ల విస్తీర్ణం, అస్సెస్‌మెంట్ నెం.115, నెం.6-100 గల ప్రస్తుత ఇంటి & ఎసిసి రూఫ్ ఇల్లు. సరిహద్దులు: ఉత్తరం: పంజల పద్మ ఇల్లు, దక్షిణం: రోడ్డు, తూర్పు: 12' వెడల్పు గల ఉమ్మడి మార్గం, పడమర: 12' వెడల్పు రోడ్డు.

తేది: 08.07.2026
ప్రదేశం: కరీంనగర్
సం/- అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

పంజాబ్ నేషనల్ బ్యాంక్
ARMB హైదరాబాద్ : ప్లాట్ నం. 3, మొదటి అంతస్తు, రీజెన్సీ ప్లాజా, ఇం.నెం. 7-1-450/ఆర్‌పి/3/1/ఎ, మైత్రి విహార్ ప్రాంతం, అమీర్‌పేట, హైదరాబాద్ 500 016, ఇ మెయిల్: cs4732@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదవబడిన విధంగా స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన. ఈ నోటీసు ద్వారా ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్/బ్యాంక్‌వారి అధీకృత అధికారిచే నిర్వాణాత్మకముగా/భౌతికముగా/లాంఛనప్రాయముగా స్వాధీనం చేసుకొని సంబంధిత రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) నుండి బ్యాంక్/ సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయిలను రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన పట్టికలో తెలిపిన విధంగా తేదీన "ఏవున్నవి ఎలా ఉంటే అది అలా" మరియు "అక్కడ ఏది ఉంటే అలా" పద్ధతిపై విక్రయించబడును. సంబంధిత ఆస్తులపై దిగువ పట్టికలో తెలిపిన విధంగా రిజర్వు ధర మరియు ఐయానా నిర్ణయించబడినది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లో నిర్దేశించిన నియమ నిబంధనలు మరియు దిగువ వివరించిన తదుపరి నిబంధనలకు అమ్మకం లోబడి ఉంటుంది.

సెక్యూర్డ్ ఆస్తుల షెడ్యూల్

లాట్ నెం.	బ్రాంచ్ పేరు ఖాతాలోని రుణగ్రహీత పేరు & చిరునామాలు	తనఖాపెట్టిన స్థిరాస్తుల వివరణ/ యజమాని పేరు (తనఖాదారు / ఆస్తి)			ఇ-వేలం తేది / సమయం	సెక్యూర్డ్ క్రెడిటార్లకు తెలిసిన తాకట్టు రుణభారాల వివరాలు
1	పిఎన్‌బి, యూసుఫ్‌గూడ బ్రాంచ్ అకౌంట్ పార్కింగ్ ఎఆర్‌సిఎంబి హైదరాబాద్ వద్ద మెస్సర్స్ తాండ్ర ఇంపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 63/ఎ, పాపిరి హిల్స్, హిందా ఎన్‌క్లేవ్, జర్నలిస్ట్ కాలనీ, జుబ్లీ హిల్స్, హైదరాబాద్-500033. శ్రీ తాండ్ర రమణా రావు, & శ్రీమతి తాండ్ర సరళాదేవి	జిల్లా & రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా జగిత్యాల వద్ద జగిత్యాల మండలం & మున్సిపాలిటీలోని శివారు మోతే గ్రామం, అశోక్‌నగర్ ప్రాంతం, శివారు మోతే వద్ద సర్వే నెం. 464లో ఇం.నెం.7-6-208 (కొత్తది) / 6-5-17/1 (పాతది) ఆవరణములో మొత్తం 1089 చ.గ.ల విస్తీర్ణముకు గాను 2772 చ.అ.ల ప్లింత్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్ మరియు 3310 చ.అ.లతో 12 అంతస్తులతో ఆరోసిపై కవరేయబడి ఆరోసిపై రూఫ్ కలిగిన నివాస గృహము యాపర్తాస్. సరిహద్దులు: దక్షిణం: టి. వెంకటేశ్వర్ రావు & టి. హరిప్రసాద్ (ఇ.నెం.7-6-211) గృహము & ప్రవేశము, ఉత్తరం: 18' వెడల్పు రోడ్డు, తూర్పు: సుజోయ సాఫ్ట్‌వేర్ (ఇ.నెం.7-7-50), పడమర: సిహెచ్. లక్ష్మీదేవి గారి (ఇ.నెం.7-6-209)తో గల గృహము. యజమాని : శ్రీ తాండ్ర రమణా రావు	ఎ) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది బి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) నోటీసు ప్రకారం రావలసిన బకాయి మొత్తం సి) SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(4) క్రింద స్వాధీనతా ప్రకటన తేది డి) స్వాధీనతా స్వభావం లాంఛన ప్రాయంగా/ భౌతికముగా/ నిర్వాణాత్మకముగా	ఎ) 16.09.2020 బి) రూ. 10,11,49,252.98 (రూపాయలు పది కోట్ల పదకొండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల యాభై రెండు మరియు పైనలు తొంభై ఎనిమిది మాత్రమే) + తేదీ: 01.04.2020 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు ఏవైనా చెల్లించినచో వాటిని తీసివేసి. సి) 26.04.2022 డి) భౌతిక స్వాధీనము	ఎ) రిజర్వు ధర బి) ఐయానా సి) బిడ్డు పెంపుదల మొత్తం	04.08.2026 న ఉ॥ 11.00 నుండి సా॥ 04.00 గం.ల వరకు	అధీకృత అధికారికి తెలిసినంత వరకు తాకట్టు రుణ భారములు లేవు. బిడ్డర్లు బిడ్డింగ్‌కు ముందు తగినంత జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కోరబడుచున్నారు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు : అమ్మకం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లో నిర్దేశించిన నియమ నిబంధనలకు & తదుపరి నిబంధనలకు లోబడియుండును. (1) ఆస్తులు "ఏది ఎక్కడ ఎలా ఉన్నదో అది అక్కడ అలానే" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏది ఎలా ఉందో అది అలా" ప్రాతిపదికన విక్రయించబడును. (2) పైన తెలిపిన షెడ్యూల్‌లో నిర్దేశించిన సెక్యూర్డ్ ఆస్తుల వివరాలు అధీకృత అధికారి సమాచారం మేరకు తెలుపబడినవి. కాని అధీకృత అధికారి ఈ ప్రకటనలో ఏదేని తప్పిదము, అసంబద్ధత లేదా వైఫల్యములకు జవాబుదారి కాదు. (3) అమ్మకం వెబ్‌సైట్: https://baanknet.com వద్ద ఏర్పాటు చేయబడిన ఇ-వేలం పోర్టల్ ఫారం ద్వారా 04.08.2026న @ ఉ॥ 11.00 లకు దిగువ సంతకందారునే నిర్వహించబడును. (4) అమ్మకము యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు https://baanknet.com & www.pnbindia.in ను రిఫర్ చేయగలరు.

తేది. 07.07.2026, ప్రదేశము : హైదరాబాద్
సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్

భాగ్యనగరంలో పేదలకోసం లక్ష ఇళ్లు

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి
- నాచారంలో బాలామృతం ప్లాంటుకు ప్రారంభోత్సవం
- గర్భం దాల్చినప్పటి నుంచి ఆరేళ్ల వరకూ మహిళలకు పౌష్టికాహారం
- రాజకీయాలకు అతీతంగా ఉప్పల్ అభివృద్ధి: సిఎం

నాచారంలో బాలామృతం ప్లాంటును ప్రారంభించి, పరిశీలిస్తున్న సిఎం రేవంత్

మనతెలంగాణ/హైదరాబాద్: పట్టణ ప్రాంతంలో పేదలను ఆదుకునేందుకు లక్ష ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాచారంలో బాలమృతం కొత్త ప్లాంట్‌ను స్విచ్ ఆన్ చేసి సిఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూర్ వెంకట్, తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ ఫహీమ్, టిఎస్ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ గర్భిణీలను ఆదుకోవాలని ఆనాడు ఇందిరాగాంధీ మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని, అంచెలంచెలుగా ఇది ఒక పరిశ్రమగా ఎదిగిందని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇవాళ నూతన బాలామృతం ప్లాంట్‌ను ప్రారంభించుకున్నామని ఆయన పేర్కొన్నారు. ఆడబిడ్డలను ఆర్థికంగా నిలబెట్టడమే కాదు గర్భిణీ ఆడబిడ్డలకు పౌష్టిక ఆహారం అందించాలనే బాలామృతం కొత్త ప్లాంటు ప్రారంభించుకున్నామని ఆయన తెలిపారు. అభివృద్ధి చెందిన ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు చేయాలనే ఈ కార్యక్రమాన్ని చేపట్టామని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందిరా గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ నుంచి మంత్రి సీతక్క వరకు మహిళలు రాజకీయాల్లో రాణిస్తారని నిరూపించారన్నారు.

ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం

ప్రజా ప్రభుత్వంలో 2 కోట్లకు పైగా మహిళలకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళ పేరుతోనే ఇస్తున్నామని, 200 యూనిట్ల ఉచిత కరెంట్‌ను అందిస్తున్నామని, 3 కోట్ల 28 లక్షల తెలంగాణ బిడ్డలకు ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తున్నామని సిఎం తెలిపారు. 1,000 బస్సులకు మహిళలను యజమానులను చేశామని, వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రాజెక్టును మహిళకు అప్పగించామని ఆయన పేర్కొన్నారు. 2034లోగా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళుతున్నామని ఆ దిశగా చర్యలు చేపడుతున్నామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పేదల బిడ్డలు ఆకలితో ఉండకూడదనే ప్రభుత్వ పాఠశాలల్లో బ్రేక్ ఫాస్ట్ స్కీంను తీసుకొచ్చామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు బ్రేక్ ఫాస్ట్, లంచ్ స్కీం మొదలు పెట్టామని, కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇది తాము ఖర్చు గా భావించడం లేదన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, చదువు పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టామని, ఓటు బ్యాంకు పథకాలు కాదనీ, విద్యార్థుల భవిష్యత్ బాగు కోసమే ప్రభుత్వం పనిచేస్తోందని, రాజకీయాలకు అతీతంగా ఉప్పల్‌ని యోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు.

సివిల్ సర్వీసుల కోసం 'పతంజలి' ఫౌండేషన్ కోర్సు

రెండేళ్ల రెసిడెన్షియల్ కోర్సుకు త్వరలో శ్రీకారం

మన తెలంగాణ/హైదరాబాద్ : పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీ హరిద్వార్‌లోని పతంజలి యోగ్ పీఠంలో సివిల్ సర్వీసెస్ (యుపిఎస్‌సి, పిసిఎస్) కోసం 2026–28 (2 సంవత్సరాల పూర్తి రెసిడెన్షియల్ ఫౌండేషన్ కోర్సు) ను అందిస్తోంది. ప్రఖ్యాత విద్యావేత్త అవద్ ఓజా ఈ అకాడమీకి నాయకత్వం వహిస్తున్నారు. ఇందులో యోగా, ధ్యానం, ఆధునిక విద్య కలగలిపి ఉంటాయి. ప్రముఖ యుపిఎస్‌సి మెంటర్ అవద్ ఓజా అనుభవ జ్ఞులైన ఫ్యాకల్టీచే వ్యక్తిగత మార్గదర్శకత్వం వహిస్తారు. సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో నాణ్యమైన హాస్టల్ సౌకర్యం, డిజిటల్ లైబ్రరీ, స్టడీ రూమ్‌లు కలిగి ఉన్నాయి. మొదటి 6 నెలలు బేసిక్ ఫౌండేషన్, తదుపరి 1 సంవత్సరం అడ్వాన్స్‌డ్ స్టడీ, చివరి 6 నెలలు రివిజన్, టెస్ట్ సిరీస్‌గా కోర్సు ప్రణాళిక ఉంటుంది. కోర్సులో చేరడానికి పతంజలి సివిల్ సర్వీసెస్ అకాడమీ అధికారిక వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఆఫ్‌లైన్ (పతంజలి యోగపీఠ్, హరిద్వార్) ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఫీజు రూ.1000 (రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించిన తర్వాత అడ్మిట్ కార్డ్ జారీ చేయబడుతుంది). డిగ్రీ పూర్తి చేసిన వారితో పాటు బి.ఎ. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి సమగ్ర విధానాలు రూపొందిస్తాం

- మలిదశ ఉద్యమంలో కాకతీయ, ఉస్మానియా విద్యార్థుల పాత్ర చరిత్రాత్మకం
- ప్రభుత్వ ఉద్యమకారుల కమిటీ వెల్లడి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల గుర్తింపుతో పాటు వారి కుటుంబాలకు సామాజిక భద్రత, సంక్షేమ ప్రయోజనాలు కల్పించడమే లక్ష్యంగా సమగ్ర విధానాలు రూపొందిస్తామని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీ వెల్లడించింది. కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సచివాలయం ఎదురుగా ఉన్న అమరవీరుల జ్యోతి ప్రాంగణంలో కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) విద్యార్థి ఉద్యమకారులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, ఉన్నతస్థాయి కమిటీ సభ్యుడు పొన్నం ప్రభాకర్, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం (ఎంఎల్సీ), ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి తదితరులు పాల్గొని కేయూ విద్యార్థి ఉద్యమ నాయకులు, ఉద్యమకారులు, అమరవీరు